

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

అన్నిదానాల్లో కెల్లా అన్నదానం మిన్న

● ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. మదర్‌ల్యాండ్ వె ల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో గాంధీనగర్ డివిజన్ ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఠా గోపాల్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ పేదలకు అన్నదానం చేయడం వల్ల వారికి ఎంతో చేయూతగా ఉంటుందన్నారు. స్వచ్ఛంద సంస్థలు చేస్తు న్న సేవా కార్యక్రమాలు ఎందరికో ఊరటనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పోస్టర్ శ్రీనివాస్, అలీ, బీఆర్ఎస్ మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి వెళ్లడానికి దారి కల్పించాలి



లైబ్రరీ చైర్మన్‌ను కలిసిన బస్తీవాసులు

చిక్కడపల్లి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ డివిజన్ సంజీవయ్యనగర్ బస్తీవాసులకు బస్తీలోని ఆలయానికి వెళ్ల డానికి దారి కల్పించాలని కోరు తూ బస్తీవాసులు చిక్కడపల్లి సిటిసెంట్రల్‌లైబ్రరీ చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బస్తీవాసులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గడ్డం రాజేష్ ఆధ్వర్యంలో లైబ్రరీ చైర్మన్ కేసిరెడ్డి ఉపేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. బస్తీలోని ఆలయానికి వెళ్లడానికి గాను బస్తీవాసులకు ఇబ్బంది కలుగుతోందని అందుచేత లైబ్రరీలో నుంచి ఆలయానికి వెళ్ల డానికి బస్తీవాసులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంకర్, చంద్రకళ, బస్తీవాసులు కోళ్ల సుధాకర్, పి. విజయ్, సత్యనారాయణ, భాస్కర్‌రెడ్డి, లలిత, జ్యోతి, లక్ష్మి, రాము పాల్గొన్నారు.



తెన్నేటి సుధ సంస్మరణసభలో పాల్గొన్న సాంస్కృతిక రంగ ప్రముఖులు

సాహితీమూర్తి తెన్నేటి సుధ

చిక్కడపల్లి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): డా. తెన్నేటి సుధ సాహితీమూర్తి అని పలువురు సాంస్కృతిక ప్రముఖులు పేర్కొన్నారు. వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు సతీమణి తెన్నేటి సుధ ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇట్కులా సంస్థ అధినేత డా. కె. ధర్మారావు ఆధ్వ ర్యంలో ఆదివారం సంతాపసభ నిర్వహించారు. ధర్మారావు మాట్లాడుతూ తెన్నేటి సుధ రచయిత్రిగా, వంశీ ఇంటర్నేషనల్ సంస్థ అధ్యక్షులుగా, బహుముఖ సాహిత్య, సాంస్కృతిక కళా రంగాల, విద్యావ్యాపక సంస్థల ఉన్నతాధికారిగా ఆమె గడించిన కీర్తి, సేవాతత్పరతను ఈసందర్భంగా కొనియాడారు. చారిత్రక నవలా చక్రవర్తి డా. ముదిగొండ శివప్రసాద్, హర్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ డా. పి. కమలా ప్రసాదరావు, ప్రసాదరావు, మంత్రి భుజంగరావు, యుగెంధర్, నర్సింహప్రసాద్, హనుమంతరావు తదితర సాంస్కృతిక రంగ ప్రముఖులు పాల్గొని తెన్నేటి సుధ సేవలను గుర్తుచేసి ఘనంగా నివాళులర్పించారు.



వీరన్నగుట్ట బస్తీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు

వీరన్నగుట్ట బస్తీ సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక

బర్కత్‌పుర, నవంబరు 30(ఆంధ్రజ్యోతి) : వీరన్నగుట్ట బస్తీ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నట్లు కమిటీ చైర్మన్ కె.రవికుమార్, నూతన అధ్యక్షుడు బి.నర్సింగ్‌రావు తెలిపారు. ఉపాధ్యక్షులుగా గజ్జెల వీరేష్, టి.వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా పి.గోవర్ధన్, సంయుక్త కార్యదర్శిగా ఎం.రమేష్‌బాబు, కోశాధికారిగా బి.శ్రీనివాస్‌బాబు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా వి.నాగరాజు, ఎస్.ఎస్.రాములు, కార్యవర్గ సభ్యులుగా సత్యవతి, అనసూయ, ఉమ, యాదమ్మ, భాగ్య, శివరాజ్, పి.భాస్కర్, దినేష్, సురేష్, ఎస్.అరుణ్, కమిటీ సలహాదారులుగా ఇ.సత్యనారాయణ, ఎం.చంద్రయ్య, మోహన్‌రావు, సుధాకర్, బుచ్చయ్య ఎన్నికైనట్లు వారు తెలిపారు.




క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కొండ సహదేవ్, సంజయ్

విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించాలి : సహదేవ్

ముషీరాబాద్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు విద్యతోపాటు క్రీడలపై దృష్టి సారించాలని గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత కొండ సహదేవ్ అన్నారు. ఆదివారం ముషీరాబాద్ సమీపంలో పద్మారావునగర్‌లో సాయి రక్ష అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు తైక్వాండోలో గ్రేడింగ్ కలర్ బెల్ట్ పోటీలను నిర్వహించారు. విజేతలకు కొండ సహదేవ్, సీనియర్ క్రీడాకారుడు సంజయ్‌లు గ్రేడింగ్ కలర్‌బెల్ట్, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తైక్వాండో క్రీడలు విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణిస్తూ రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా 100మంది విద్యార్థులకు గ్రేడింగ్ కలర్ బెల్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో సీనియర్ కోచ్ కృష్ణ, లక్ష్మీనారాయణ, రాకేష్‌కుమార్, జయేంద్ర, వైష్ణవి, సాకేత్, అమృత తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత హిందూ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడిగా కల్యాణ్‌గౌడ్ నియామకం



కల్యాణ్‌గౌడ్‌ను సత్కరిస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య

రాంనగర్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి) : తెలంగాణ అఖిల భారత హిందూ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడిగా గడ్డమీది కల్యాణ్‌గౌడ్ నియమితులయ్యారు. తనను నియమించిన మహాసభ జాతీయ అధ్యక్షుడు రాజశ్రీచౌదరికి కల్యాణ్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ప్రతి జిల్లా నుంచి కమిటీలు వేయడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఆదివారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఎంపీ ఆర్.కృష్ణయ్యను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. దీంతో కల్యాణ్‌గౌడ్‌కు ఆర్.కృష్ణయ్య శాలువాకప్పి సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనురాధగౌడ్, పద్మబాణాల, అజయ్‌కుమార్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించడంలో

మహాపడి పూజలు దోహదం

మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

రాంనగర్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించడంలో అయ్యప్పస్వామి మహాపడిపూజలు దోహదం చేస్తాయని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. బీజేపీ నగర సీనియర్ నాయకుడు కె.జగదీష్ ఆధ్వర్యంలో అడిక్‌మెట్‌లో ఆదివారం నిర్వహించిన 29వ అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా నిర్వహించిన అయ్యప్పస్వామి గీతాలాపన అందరినీ ఆకట్టుకున్నాయి. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్, దోమలగూడ కార్పొరేటర్ జి.రచనశ్రీ, బీజేపీ అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్, పార్టీ నాయకులు ఆర్.శేషసాయి, గడ్డం నవీన్, ఆర్.నరేష్, బీఆర్ఎస్ నాయకులు కె.మాధవ్, చిట్టి తదితరులు పాల్గొన్నారు.



అడిక్‌మెట్‌లో బీజేపీ నాయకుడు కె.జగదీష్ నిర్వహించిన అయ్యప్ప మహాపడి పూజలో పాల్గొన్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

బాగ్‌లింగంపల్లిలోని కార్పొరేటర్ కార్యాలయంలో..

రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారి ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లిలోని కార్పొరేటర్ కార్యాలయంలో అయ్యప్పస్వామి మహాపడి పూజా కార్యక్రమం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అధికంగా పాల్గొని అయ్యప్ప భక్తిగీతాలు ఆలపించారు. దీంతో పరిసర ప్రాంతాలు అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర నాయకులు ఎం.నవీన్‌గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాగ్‌అంబర్‌పేటలో..

బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి తనయుడు నరేన్‌సాయి రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం డీడీకాలనీలో అయ్యప్పస్వామి మహాపడి పూజా కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, మాజీ కార్పొరేటర్ బి.వెంకటరెడ్డి పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.



బాగ్‌అంబర్‌పేటలో మహాపడి పూజలో పాల్గొన్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, మాజీ కార్పొరేటర్ బి.వెంకట్‌రెడ్డి తదితరులు



బాగ్‌లింగంపల్లిలో అయ్యప్ప మహాపడిపూజలో పాల్గొన్న రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారి, అయ్యప్ప స్వాములు



మన్‌కీబాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వింటున్న కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్



భరత్‌నగర్‌లో ప్రధాని మన్‌కీబాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బీజేపీ నాయకుడు ఏడెల్లి అజయ్‌కుమార్ తదితరులు

ప్రధాని మన్‌కీబాత్ ప్రజాదరణ పొందింది

కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్

చిక్కడపల్లి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నిర్వహిస్తున్న మన్‌కీబాత్ కార్యక్రమం ప్రజలతో మమేకమయ్యేలా అత్యంత ప్రజాదరణ పొందిందని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ. పావనీవినయ్‌కుమార్ అన్నారు. ఆదివారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ 128వ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఆమె బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనాటి మన్‌కీబాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి మోదీ ప్రజలతో దేశాభివృద్ధి, సామాజిక విలువలు, జాతీయ చైతన్యం వం టి అంశాలపై తన ఆలోచనలను పంచుకున్నార న్నారు. కరీంనగర్‌లో తయారయ్యే కళాకృతులను వాటిని తయారుచేసే కళాకారులను అభినందించడం మన రాష్ట్రానికి గర్వకారణమన్నారు. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు రత్నసాయిచంద్, దామోదర్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వ పథకాలను గడపగడపకు చేరవేయాలి

బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్‌కుమార్

నల్లకుంట, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): దేశాభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం ప్రధాని మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గడపగడపకు చేరవేయాలని పార్టీ శ్రేణులకు బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్‌కుమార్ సూచించారు. ఆదివారం బాగ్‌అంబర్‌పేట డివిజన్ భరత్‌నగర్‌లో ప్రధాని మోదీ 128వ మన్‌కీబాత్ కార్యక్రమంలో భాగంగా టీవీని బీజేపీ నాయకులు వీక్షించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాహితం కోసం మోదీ అమలు చేస్తున్న పథకాలను అర్హులైన వారికి కల్పించేలా పార్టీ శ్రేణులు అంకితభావంతో పనిచేయాలన్నారు. తద్వారా పార్టీ వైపు ప్రజలను ఆకర్షితులను చేయడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఏడెల్లి బాలు, పోలింగ్ బూత్ నెంబర్ 41 అధ్యక్ష, కార్యదర్శులు ఏడెల్లి రామకృష్ణ, రాజు, నాయకులు వంగారి సుధాకర్, ఏడెల్లి బాలాజీ, జరిపోతుల అనిల్, సాయిచరణ్ పాల్గొన్నారు.

నేడు కైలాస వాయిద్యం విభావరి

ముషీరాబాద్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి) : భోలక్‌పూర్ డివిజన్‌లో ప్రసిద్ధిగాంచిన భవానీశంకర ఆలయంలో ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కైలాస వాయిద్యం సామూహిక సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మేడి సురేష్‌కుమార్ ఆదివారం తెలిపారు. ప్రజల్లో మరింత ఆధ్యాత్మిక భావాలను పెంపొందించేందుకు భక్తి గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

భిన్న సంస్కృతికి ప్రతిబింబం నూపూర్ నృత్యహేల

చిక్కడపల్లి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): కళలకు ప్రాంతీయభేదాలు లేవని నిరూపిస్తూ భారతీయ శాస్త్రీయ నృత్యప్రక్రియల ప్రదర్శన నూపూర్ నృత్యహేల పేరిట ఆదివారం రాత్రి త్యాగరాయగానసభలో కథక్ కళాక్షేత్ర ఆధ్వర్యంలో జరిగింది. కథక్ గురువు అంజిబాబు శిష్యులు ఆంధ్రనాట్యశైలిలో నృత్యప్రదర్శన, ఇతర కళాకారులు ఒడిస్సీ, భరతనాట్యం ప్రదర్శించారు. సభా కార్యక్రమంలో పోలీసు అధికారి రామదాసు తేజావత్, కళావాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ, నటి నందినికపూర్, సామాజిక కార్యకర్త రాజేశ్వరి తదితరులు పాల్గొని కళాకారులను అభినందించారు.



కాచిగూడ హాస్టల్ రీ ఓపెన్‌పై కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డిని ఆదివారం ఆయన నివాసంలో విద్యార్థి సంఘం నాయకులు దోమల మల్లేష్, రుద్రవరం లింగస్వామి, బొమ్మర రామ్మూర్తి, బోయిని శ్రీనివాస్ కలిసి వినతిపత్రం ఇచ్చారు. - బర్కత్‌పుర, ఆంధ్రజ్యోతి

చాత్తాద శ్రీవైష్ణవుల అభ్యున్నతికి కృషి

● సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశ్వాపురం వేణుమాధవ్



మాట్లాడుతున్న వేణుమాధవ్ తదితరులు

నల్లకుంట, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): చాత్తాద శ్రీవైష్ణవుల అభ్యున్నతికి నిరంతర కృషి చేస్తున్నామని చాత్తాద శ్రీవైష్ణవ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అశ్వాపురం వేణుమాధవ్ పేర్కొన్నారు. ఆదివారం నల్లకుంట డివిజన్ నర్మదా భవన్‌లోని చాత్తాద శ్రీవైష్ణవ సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సంఘం సభ్యులంతా ఏకీకృతమైనప్పుడే ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించుకోవడానికి దోహదపడుతుందన్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటయోగి వెంకటేశ్వర్లు గత ఏడాది నిర్వహించిన సంఘం కార్యక్రమాల నివేదిక, సంఘం ఆర్థిక కార్యదర్శి తిరుక్కోవళ్లూరి కృష్ణస్వామి సంఘం వార్షిక నివేదికను సమర్పించారు. ఈసందర్భంగా ప్రస్తుతం కొనసాగుతున్న సంఘం అధ్యక్షుడు అశ్వాపురం వేణుమాధవ్‌ను తిరిగి అధ్యక్షుడిగా కొనసాగించాలని సభ్యులందరూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో నాయకులు తులసి సత్యనారాయణ, విష్ణు చిత్తస్వామి పాల్గొన్నారు.

సుధాదేవి రామరాజుకు ఘన నివాళులు



సుధాదేవి రామరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ ధర్మారావు

నల్లకుంట, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): ఎన్నో సుగుణాలు కలిగిన డాక్టర్ తెన్నేటి సుధాదేవి రామరాజు తన శిష్యురాలు కావడం తనకు గర్వకారణం అని ప్రముఖ చారిత్రక నవలా చక్రవర్తి డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం నల్లకుంటలోని వంశీ ఇంటర్నేషనల్ సంస్థ కార్యాలయంలో సమీకృత అంతర్జాతీయ తెలుగు సాంస్కృతిక సారస్వత సంఘం(ఇట్కాల) ఆధ్వర్యంలో రచయిత్రి, తెలుగు అకాడమీ పూర్వ ఉపసంచాలకులు దివంగత డాక్టర్ తెన్నేటి సుధాదేవి రామరాజు సంతాపసభ జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ ముదిగొండ శివప్రసాద్, డాక్టర్ కె.ధర్మారావు, హర్ ఆర్ట్ గాలరీ డైరెక్టర్ హస్తకళాకారిణి డాక్టర్ పి.కమలాప్రసాదరావు, పీ.వీ.ఎస్.ప్రసాదరావు, ఫాస్‌ఫిలిం సొసైటీ ఉపాధ్యక్షుడు భుజంగరావు, రైల్వే జాతీయ కార్మిక నాయకుడు పి.యుగంధర్, రచయిత జన్నాభట్ల నర్సింహప్రసాద్, నాటక రచయిత శ్రీకంఠ హనుమంతరావు డాక్టర్ తెన్నేటి సుధాదేవి రామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ బహుముఖ సాహిత్య, సాంస్కృతిక, కళా రంగాల, వి ద్యావ్యాపక సంస్థల ఉన్నతాధికారిగా డాక్టర్ తెన్నేటి సుధాదేవి రామరాజు గడించిన యశస్సును ఆమె సేవాతత్పరతను తెలియజేసి ఆమెను ఒక సంపూర్ణ సకల గుణ సంపన్నగుణ స్త్రీమూర్తి అని పేర్కొన్నారు. ముందుగా డాక్టర్ వంశీ రామరాజు, ఆయన కుమారులకు వారు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

దేశ సంపదను దోచుకుంటున్న కార్పొరేట్ శక్తులు

● కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళారీగా వ్యవహరిస్తోంది

● రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు



సదస్సులో అభివాదం చేస్తున్న జస్టిస్ బి.చంద్రకుమార్, కోల జనార్దన్

రాంనగర్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి) : దేశంలోని పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులు, బహుళజాతి సంస్థలు భారతదేశ సహజ సంపదను దోచుకుంటున్నాయని పలువురు వక్తలు ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళారీగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఆదివారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో కమ్యూనిస్టులను ఐక్యం చేయడానికి మనం ఏమి చేద్దాం అనే అంశంపై కోల జనార్దన్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు కందిమళ్ల ప్రతాప్‌రెడ్డి, ప్రముఖ సామాజిక విశ్లేషకుడు పాశం యాదగిరి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, కమ్యూనిస్టు జేఏసీ కో-ఆర్డినేటర్ నాగమోని చెన్నరాములు, చెరుకు సుధాకర్ తదితరులు హాజరై మాట్లాడారు. ఆదివాసీలు, రైతులు, కార్మికులను అణచివేసేందుకు రాజ్యాంగ వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాలను ఉల్లంఘిస్తూ రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని మండిపడ్డారు. ఈ క్లిష్ట సమయంలో ప్రజల మౌలిక హక్కుల కోసం ప్రాథమిక హక్కుల రక్షణ కోసం జీవించే హక్కును కాపాడుకోవడం కోసం కమ్యూనిస్టులు ఐక్యం కావాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకుని కమ్యూనిస్టులు ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంసీపీఐ నాయకులు గాదగోని రవి, తెలంగాణ ఉద్యమ నాయకుడు గురజాల రవీందర్‌రావు, న్యాయవాది ప్రజ్యోత్, నాయకులు మురహ, పొన్నం దేవరాజ్‌గౌడ్, సతీష్‌రెడ్డి, శ్రీరాములు, సంజీవ్‌కుమార్, బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.



గ్రూప్ 1 ర్యాంకర్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

సమాజాభివృద్ధిలో ఉన్నతాధికారుల కృషి గొప్పది

చిక్కడపల్లి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): సమాజ అభివృద్ధిలో ప్రభుత్వ ఉన్నతాధికారుల కృషి ఎంతో ఉంటుందని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్(అవోపా) హైదరాబాద్ అధ్యక్షుడు ఆర్. నమశ్శివాయ అన్నారు. గాంధీనగర్ డివిజన్ ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని అవోపా హైదరాబాద్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణరాష్ట్రం నుంచి ఇటీవలి గ్రూప్ 1 పరీక్షల ఫలితాల్లో ర్యాంకులు సాధించిన వైశ్య సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఫెడరేషన్ ఆఫ్ అవోపాస్ ఆఫ్ ఇండియా అష్టలక్ష్మీఆలయం, తెలంగాణ రాష్ట్ర అవోపా, వైస్‌ప్రో ఇండియా, అవోపా బ్యాంకిమెన్ చాప్టర్ ప్రతినిధులు ఎం రవిగుప్తా, మాకం బద్రీనాథ్, బెల్ది శ్రీధర్, సురేష్‌కుమార్, శంకర్, శ్రీనివాస్, శివనాగేశ్వరరావు పాల్గొన్నారు.



అంబర్‌పేట డివిజన్ న్యూపటేల్‌నగర్ శివాలయం ఎదురుగా ఉన్న వీధిలో కలుషిత తాగునీటి సమస్యను పరిష్కరించాలని బస్తీవాసులు కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌ను ఆయన నివాసంలో ఆదివారం కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన స్పందించి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీవాసులు పాల్గొన్నారు. - అంబర్‌పేట, ఆంధ్రజ్యోతి



సక్సెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ముషీరాబాద్ రెయిన్స్ హోమ్ అనాథాశ్రమంలో విద్యార్థినులకు ఫౌండేషన్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ ముషీరాబాద్ డివిజన్ మైనారిటీ కమిటీ అధ్యక్షుడు పర్వేజ్ ఆధ్వర్యంలో 80మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. - ముషీరాబాద్, ఆంధ్రజ్యోతి



ఇటీవల ఏపీ రాష్ట్రంలోని విశాఖపట్నంలోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 28, 29, 30 తేదీల్లో జరిగిన 18వ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో తెలంగాణకు చెందిన ఒకినవా మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో మాస్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులు ప్రతిభను చాటారు. నగరంలోని ఖైరతాబాద్ ఒకినవా టీమ్ మాస్టర్ శ్రీధర్, శ్రీకాంత్ శిక్షణలో 21మంది కరాటే క్రీడాకారులు పాల్గొని 100శాతం ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా ఆదివారం ఈ జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన కరాటే విద్యార్థులను మాస్టర్లు శ్రీధర్, శ్రీకాంత్‌లు ప్రశంసించారు. - నల్లకుంట, ఆంధ్రజ్యోతి

ఆర్టీసీ బస్సు ఢీకొని కారు డ్రైవర్ మృతి

బర్కత్‌పుర, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): ఏపీకి చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొని కారు డ్రైవర్ మృతిచెందాడు. కాచిగూడ పీఎస్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. బాగ్‌లింగంపల్లిలో నివాసం ఉంటున్న ఎ.రోహిత్(25) వృత్తిరీత్యా కారు డ్రైవర్. ఆదివారం ఉదయం 5.30 గంటల సమయంలో రత్నానగర్ యూటర్న్ వద్ద ద్విచక్రవాహనంపై వెళ్తుండగా బర్కత్‌పుర చౌరస్తా నుంచి ఫీవర్ ఆస్పత్రి చౌరస్తా వైపు వెళ్తున్న ఏపీకి చెందిన ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎ.రోహిత్ తలకు తీవ్రగాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆర్టీసీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తి ..

పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని వ్యక్తి మృతిచెందాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలు జిల్లాకు చెందిన లక్ష్మన్న(60) కుమారుడి వద్దకు నగరానికి వచ్చాడు. ఆదివారం బుద్వేల్ రైల్వేస్టేషన్ వద్ద పట్టాలు దాటుతుండగా తిరుపతి స్పెషల్‌ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొట్టింది. తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం స్వాధీనం



వృద్ధుడి మృతదేహం

కవాడిగూడ : గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహాన్ని గాంధీనగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ నర్సింహ తెలిపిన వివరాల ప్రకారం.. కవాడిగూడ సింగాడికుంటలోని బీఎస్ వైన్స్ సమీపంలోని ఫుట్‌పాత్‌పై ఓ గుర్తుతెలియని 70 నుంచి 80 సంవత్సరాల వయస్సు గల వృద్ధుడు మృతిచెందాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వృద్ధుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు గాంధీనగర్ పోలీస్‌స్టేషన్‌లో లేదా ఫోన్ నెంబర్ 8712660145 కు సమాచారం అందించాలని కోరారు.